
# సద్యోగం

నంద చైతన్య

నన్ను నేను అద్దంలో చూసుకుని చాణ్ణాళ్ళయ్యింది. కాస్త చిక్కినట్టుగానే కన్పించాను. కళ్ళ కింద నల్లచారలు. తలపైన మెరుస్తోన్న వెండి మెరుపు... గెడ్డంలోనూ అక్కడక్కడా వెండి మెరుపులు.

వయసు పెరుగుతోంది కదా.. పెరిగిపోతోన్న వెధవ వయస్సు.. రాని ఉద్యోగం...

'ప్చ'.. చిక్కుబడ్డ జుట్టులో ఇరుక్కున్న దువ్వెనను గట్టిగా లాగేసరికి ఫట్‌మంటూ విరిగిపోయింది. నా జుట్టు గట్టిగా ఉందా? దువ్వెన పాతదై పోయిందా?



మొహం మీదకు అప్రయత్నంగా చిన్న నవ్వొచ్చింది. ఏడ్వలేక నవ్వటం.

ఇంటర్వ్యూల్లో ఎవరైనా జుట్టు దువ్వుకుంటాం డగా దువ్వెన ఎందుకు విరుగుతుంది?- అన్న ప్రశ్న వేస్తే భలే బావుంటుంది.

పెరిగిన గెడ్డం మీదకు అప్రయత్నంగా నా చెయ్యి వెళ్ళింది. నెమ్మదిగా నిమిరాను. గరుకుగా తగిలింది గడ్డం. ట్రిమ్మింగ్ చేయిస్తే.. పదిహేను రూపాయలు. మూడు అప్లికేషన్లు పంపొచ్చు.

''ఇవాళ ఇంటర్వ్యూ వుందన్నావ్?'' వెనుక నుండి నాన్న గొంతు నిర్లిప్తంగా, అమ్మ గోడ చాటు నుండి వింటోందన్నట్టుగా గోడచివర నీడ.

'ఔ'నన్నట్టు తలూపాను.

''ఆ వెధవ గడ్డం నువ్వూను. గెడ్డం చేసుకు చావొచ్చుగా'' నాన్న గొంతులో చిరాకు స్పష్టంగా వినిపిస్తోంది.

నా మీద నాకే చిరాకుగా వుంది. నాన్నకు చిరాకు పెరగటంలో ఆశ్చర్యం ఏముంది.

ముప్ఫయ్యేళ్ళ నుండి మోస్తున్న నాన్నకు నా మీద చిరాకు లేకపోవడం అంటూ వుంటే ఆశ్చర్య పోవాలిగానీ-

''దేవుడికి దణ్ణం పెట్టుకో'' అంటోంది అమ్మ. నాన్న నుంచి నన్ను రక్షించాలనా?

''ఏమని?'' మనసులో అనుకున్నాను. పైకి ఆ మాట అనాలంటేనే భయం వేసింది. ఒక వేళ నేను ఆ మాటే గనుక అంటే-

''దైవభక్తి లేకపోబట్టే జీవితం ఇలా తగలడింది'' అంటాడు నాన్న.

''తప్పు నాయనా. లెంపలేసుకో. లేకపోతే ఉద్యోగం కాళ్ళవరకూ వచ్చి వెనక్కి వెళ్ళిపోతుంది. శివుడాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు కదా'' అంటోంది అమ్మ.

'చీమేమిటి? రాత్రుళ్ళు తెగ దోమలు కుట్టి చంపుతుంటేనూ?'

ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ ''అలా పరధ్యానంగా మూగిలా కూర్చుంటే టైం పది దాటేస్తోంది. ఈ ఇంటర్వ్యూ కోసం మీ అమ్మ మొక్కిన మొక్కులు దేవుడికి చేరకుండానే నువు మహ చక్కగా ఫెయిలయి ఛస్తావు'' ఈ అధో మధ్యతరగతి జీవితాన్ని లాగలేక నాన్న ఎన్నిసార్లు చస్తున్నాడో.. పాపం.. ఛస్తావు, ఛస్తావు అంటూ వాక్యానికో చావును తగిలిస్తున్నాడు.

ఇంట్లోంచి బయటకు సర్టిఫికెట్ల బరువును లాక్కొని వస్తూ వుంటే ''బస్సుకు డబ్బులుండి చచ్చాయా'' వెనుకనుండి నాన్న గొంతు.

''ఆ'' అన్నాను జేబులో పైసా లేదని తెల్సీ... నా లోపలి అహాన్ని చంపుకోలేక.

నాలుగు కిలోమీటర్లు నడిచి వెళ్ళాను.

నాకంటే ముందుగా వచ్చిన నాలాంటి అన్నలు చాలామంది అక్కడ.

చాలామంది చక్కగా 'షేవ్' చేసుకుని వచ్చారు. నా గెడ్డం నిమురుకున్నాను.

ఇంతలో నా పేరొచ్చింది 'ఫ్యాన్' నోట్లోంచి. గదిలోపల పులి.

పులిముందు మేకలా నేను.

సర్టిఫికెట్లు చూసింది పులి.

ఏవేవో గాండ్రించింది. గర్జించింది.

వినయంగానే వున్నాను. పులి నన్ను పరీక్షించింది. చివరికి పులి విరిచేసింది.

ఎనిమిది వందల వుద్యోగం- ఎనభై మేకలు- నేను ఓ ముదిరిన మేకని. ముప్ఫయ్యేళ్ళ ముదురుతనం.

అనుభవంలేనితనం, ఉద్యోగం దొరక్కుంటే అనుభవమెక్కణ్ణించి వస్తుంది.

రాళ్ళ వస్తువులు వీధి వీధికీ తిరిగి అమ్మాలంటే 'వయసు' కావాలిట. నాకు ఓపిక వుంది తిరుగుతానన్నాను. నవ్వింది పులి. కొత్త వాళ్ళకు అదీ ముదిరిపోయిన వాళ్ళతో ప్రయోగాలు చెయ్యలేం అంది. జాలిపడనంది పులి. పంజా విసిరింది పులి, అలవాటై పోయిన గాయం నిమురుకుంటూ- గెడ్డం నిమురుకుంటూ బయటపడ్డాను.

ఇంటికి వెళ్ళాలంటే భయం వేసింది.

రోడ్డుమీద కొచ్చాను.

కడుపులో ఆకలి. రాత్రి పౌరుషానికి పోయి పస్తు

రాళ్ళ వస్తువులు వీధి వీధికీ తిరిగి అమ్మాలంటే 'వయసు' కావాలిట. నాకు ఓపిక వుంది తిరుగుతా నన్నాను. నవ్వింది పులి. కొత్త వాళ్ళకు అదీ ముదిరి పోయిన వాళ్ళతో ప్రయోగాలు చెయ్యలేం అంది. జాలిపడనంది పులి. పంజా విసిరింది పులి, అలవాటై పోయిన గాయం నిమురుకుంటూ- గెడ్డం నిమురుకుంటూ బయటపడ్డాను.

పడుకొన్నాను. ఉదయాన్నే నాలుగైదు మైళ్ళ నడక. జఠరాగ్ని ఊరుకోదుగా, తెగ మండుతోంది.

ప్రపంచాన్ని దహించి వెయ్యగల అగ్ని. వెయ్యి అణుబాంబు విస్ఫోటనా జ్వాలలకు సమానంగా చేతులు చాచి ప్రాణాల్ని పీల్చెయ్యగల అగ్ని.

చుట్టూ చూసాను,

రోడ్డునిండా జనం. ఆదుర్దా. ప్రతిమొహంలోనూ ఆదుర్దా.

ఎక్కడికో పరుగులు. ప్రతి ఒక్కరికీ ఏదో ఒక పని. ఏదో నిరంతర తపన.

ఏ పనీ లేని వాణ్ణి నేనొక్కణ్ణే.

''ఛీ.. వెధవ జన్మ'' నాన్న గొంతు చెవుల్లో రింగున మోగుతోంది.

చదివిన డిగ్రీ దేనికీ పనికిరావటం లేదు. అల్పమైన శరీరం కాయకష్టం చేయనీదు. 'ప్రభుత్వ పుస్తకాల్లోను, పేపర్లోనూ స్వయం ఉపాధి పొందండి' అందుకు ఇన్ని కోట్లు, అన్ని కోట్లు అంటుంది గానీ ఏ 'లోన్'కి అప్లయ్ చేసినా ష్యూరిటీ అంటూ బ్యాంక్ వాడు వరమివ్వని పూజారైపోతాడు.

ఆయనే వుంటే తెల్లచీర ఎందుకన్నట్టు నాలాంటి పేద నిరుద్యోగికి ఆ 'లోన్లు' అందని ద్రాక్షపళ్ళు. ఏం చెయ్యను భగవంతుడా?

పేదవాడిగా పుట్టటమే నా తప్పా?

ఆ డిగ్రీ చదవటమే నా తప్పా?

నా నెత్తికెక్కి కూర్చున్న ముప్ఫై ఏళ్ళ బరువునే మొయ్యలేకపోతున్నాను. ఇంకా ఎన్నేళ్ళు ఈదాలి ఈ జీవితాన్ని? ఏ మార్పు లేని ఏమీ చేతకాని సంపాదించటం రాని జీవితాన్ని ఏం చెయ్యను.

కడుపులో జఠరాగ్ని.

మనసులో ఆలోచనల దావానలం.

రెంటినీ భరించలేక శరీరం తూలిపడబోతోంది.

నాకు తెలుస్తూనే వుంది కిందికి పడిపోతున్నాను. తల పొట్టలోకి- పొట్ట-కాళ్ళలోకి కూరుకుపోతోంది. కూలిపోతున్నాను. శిథిలమైపోతున్న గోడ... ఇదేమిటీ గోడ తలకు తగుల్తోంది. తగిలింది.. ఫుట్‌పాత్.. స్పృహ తప్పిపోయాను.

* * *

ఎవరో మొహం మీద నీళ్లు చిలకరించారు.

మెలకువ వచ్చింది.

నోటికి వాటర్ పేకెట్ అందింది. గబగబా తాగేశాను.

సర్టిఫికెట్ల ఫైలు చేతికి అందించింది ఓ చెయ్యి.

''పాపం నిరుద్యోగి'' అందరి కళ్ళల్లోంచి జాలి చూపులు ప్రవహిస్తున్నాయి.

సిగ్గుగానూ, అభిమానంగానూ అన్పించింది. కళ్ళమీద కన్నీటిపొర చేతులెత్తి చుట్టూ వున్న గుంపుకు నమస్కారం పెట్టాను.

''జాగ్రత్త బాబూ'' ఓ ముసలాయన భుజం తట్టాడు. లేచి నిలబడ్డాను.

గుంపు చెదిరిపోయింది.

ఆలోచనలు మళ్ళీ ముసురుకున్నాయి. నీరసంతో కదలబోతుండగా వెనుకనుండి ''అతనికిచ్చిన వాటర్ పేకెట్‌కి డబ్బులా? అక్కర్లేదు లేవయ్యా వెళ్ళు''

''నీకు మాత్రం ఊరికనే డబ్బులొస్తాయా, తీసుకో''

వెనక్కి తిరిగి చూశాను.

ఫుట్‌పాత్ మీద సిగరెట్లు, కిళ్ళీలు వాటర్ పేకెట్లూ అమ్ముకునే అతనికి.. ఓ బిచ్చగాడు డబ్బులిస్తున్నాడు. అతనికి రెండుకాళ్ళూ లేవు. చక్రాలు తగిలించిన నేలబల్ల మీద కూర్చున్న అతగాడు- ఆ బిచ్చగాడు నాకు వాటర్ పేకెట్ ఇప్పించటమా? పోనీ ఫుట్‌పాత్ మీద కుర్రాడు నా వాటర్ పేకెట్ కోసం మరీ ఇంత ఉదారత చూపించటమా?

ఛీ.. వెధవ జన్మ. పౌరుషపడి ఆ రూపాయి నేనే ఇచ్చేద్దామంటే జేబులో రూపాయి...!

మొత్తానికి ఆ వికలాంగ బిచ్చగాడే గెలిచాడు. రూపాయి చెల్లించాడు. ఆ తతంగం అంతా నడిచే వరకూ అక్కడే వున్నాను.

అతను తనచక్కనేల బల్లను రెండు చిన్న చెక్క ముక్కల్తో నెట్టుకొంటూ నా ముందుకొచ్చాడు.

అహాన్ని చంపుకున్నాను.

పొడారిపోయిన గొంతుతో ''థాంక్సండీ'' అన్నాను చెయ్యిచాపుతూ. అతను చెయ్యి ఇవ్వలేదు. నిశ్శబ్దంగా నా కళ్లల్లోకి చూసాడతను. అతని బట్టలకు గ్రీజు, మురికి అంటివుంది. కళ్ళు కాంతితో మెరుస్తున్నాయి. జీవితాన్ని నెట్టుకొస్తున్న ధీమా అది.

''నిరుద్యోగమా'' అన్నాడు.

''ఔను. ఒక రూపాయి డబ్బుల్ని 'బెగ్గర్' నుండి తీసుకోవాల్సిన నిరుద్యోగం?''

బెగ్గర్ అంటూ నోరు జారిన విషయం గ్రహించే లోపే అది నా నోట్లోంచి బయటకొచ్చేసింది.

అతనేమైనా ఫీలయ్యాడేమోనని చూసాను.

కానీ అతను మరింత ఆశ్చర్యంగా ''బెగ్గరా'' అన్నాడు.

''అయ్యో, ఇతను బెగ్గరు కాదా.. మరి? ఈ అవిటి మనిషి- ఈ చక్రాల బల్ల, మురికి బట్టలు'' నాకేం సమాధానం చెప్పాలో తోచలేదు.

ఆ విషయాన్ని అతనూ కట్ చేసేసాడు.

'' ఉద్యోగం లేదా?'' అడిగాడతను.

''...'' రూపాయిచ్చిన ఔదార్యం నా మీద అధికారం చెలాయించేలా చేస్తుందా?

'' ఉద్యోగమే కావాలా, లేక సంపాదన కావాలా'' అతను అడిగాడు.

''రోజూ నా తిండి నేను తినగలిగేంత సంపాదించుకొనే పని ఏదైనా పర్లేదు'' కాస్త పౌరుషంగానే చెప్పాను.

''రేపొక్కసారి మర్రిపాలెం బంకు దగ్గరకు వస్తావా?''

''బంకులో పనా?'' అన్నాను. మనసులో మాత్రం చేతికి నాకో చిప్ప ఇచ్చి అడుక్కోమనడుగా అని.

''అహ, కాదు బంకు ఎదురుగానే నేనుంటాను'' చెప్పాడతను.

ఏమిటీ వీడు.. ఛఛ.. ఏమిటితను? తను లార్డ్ కర్జనా,.. నాకు ఉద్యోగం ఇస్తాడా?

''వస్తాను'' అతను చెయ్యి చాపాడు.

''థాంక్స్'' మరోసారి చెప్పాను.

''రేపు తప్పకుండా కలు'' అని చెప్పి తన నేలచక్రాల బల్లను ముందుకు నెట్టుకుంటూ వెళ్ళిపోయాడతను.

''నో డౌట్. పెర్వర్టెడ్ బిచ్చగాడు'' మనసులో అనుకున్నాను. మర్నాడు అతను చెప్పిన ఎడ్రసుకు వెళ్ళలేదు.

ఆ విషయం అప్పటితో ముగిసిపోవలసిందే కానీ-

నా ఉద్యోగం కోసం నాకంటే ఎక్కువగా ప్రయత్నిస్తున్న నాన్న అచ్చంగా ( ఆరోజు ఆ వికలాంగ బిచ్చగాడు.. పొరపాటు.. ఆ దాత- రూపాయి వాటర్ పేకెట్ దాత) చెప్పిన మర్రిపాలెం బంకు



## కొత్త డైరెక్టర్లంటే అయిష్టం

మహిమా చౌదరి ఇప్పుడు కొత్త బాయ్ ఫ్రెండ్‌ని పట్టింది. అతనో బిజినెస్‌మ్యాన్, పేరు సునీల్. కానీ సునీల్ అనే పేరుతో తన కసలు ఫ్రెండ్స్ లేనేలేరని అంటోంది మహిమ. పైగా సునీల్ అనే పేరు వున్నవారంటేనే తనకి అయిష్టమట! మహిమాకి కొత్త డైరెక్టర్లతో నటించడం అస్సలు ఇష్టముండదట! గతంలో సుభాష్‌ఘాయ్, రాజ్‌కుమార్ సంతోషి లాంటి స్టార్ డైరెక్టర్లతో ఆమె పనిచేసింది. కొత్త డైరెక్టర్లకు తామేం తీయబోతున్నామనే దానిపై స్పష్టత వుండదట. ప్రతి డైరెక్టరూ ఒకప్పుడు కొత్తవాడే కదా! అయినా డిమాండ్ లేని మహిమను ఇప్పుడు కొత్త డైరెక్టర్లు మాత్రం తీసుకుంటారా!

లోనే పనేదో వుందట. నాన్న మాటల్లోనే చెప్పాలంటే '' ఇదిగో, ఆ బంకు ఓనరు కాళ్ళు పట్టుకోడానికి మా ఓనరుగారి కాళ్ళు పట్టుకొని బతిమాలితే ఆయన కనికరించి ఆ బంకు ఓనరు గారికి ఫోన్ చేసారు. ఆ ఓనరు గారి దగ్గరకు నిన్న వెళ్ళి... ఆయన ఆ క్షణంలో అక్కడ లేకపోతే ఓ ఐదుగంటల పాటు అక్కడే వెయిట్ చేసి ఆయన వచ్చాక కాళ్ళమీద ప్రాధేయపడి నీకో వుద్యోగం ఇచ్చే ఏర్పాటు చేసుకొచ్చాను'' ఆయాసంతో కాసేపు ఆగారాయన.

''రేపు ఉదయాన్నే అక్కడ తగలడితే ఆ ఉద్యోగం వచ్చి చస్తుంది'' అన్నాడు నాన్న.

అలా ఆ మర్రిపాలెం బంకు దగ్గరకు వెళ్ళాను. అకౌంటెంటో, సూపర్‌వైజరో అని కలలు కంటే డిగ్రీ చదివిన కుర్రాడనైనా చూడకుండా ఆ ఓనరు నన్ను బంకుబోయ్‌ని చేసాడు.

అవసరం.. తప్పదు. చేరిపోయా. రోజుకు అఫీషియల్‌గా ఎనిమిది గంటల పని. డ్యూటీ అయిపోయిన వెంటనే 'రిలీవర్ బోయ్' వచ్చేవరకూ వుండాలి. జీతం వారానికో సారి. చిల్లర పైసల్తో సహా లెక్క కరెక్టుగా సరిపోవాలి. తేడా వస్తే వుద్యోగం ఊడటం ఖాయం.. తదితరాలైన ఆంక్షలు. అన్నిటికీ తలాడించాను.

''రేపట్నుండి రా'' బంకు ఓనరు వెళ్ళిపోతూ అపాయింట్‌మెంట్ ఆర్డరిచ్చేశాడు నోటితో.

చాలా ఎక్కువ ఆనందంగా వుంది. అనుభవించే వాళ్ళకే ఆ ఆనందం విలువ తెలిసేది. ఎవరితో ఈ ఆనందం పంచుకుందామా అనుకునేంతలో ఆ వాటర్ పేకెట్ రూపాయి–వికలాంగదాత – ఈ పరిసరాల్లోనే ఎక్కడబ్బా.. ఎక్కడబ్బా..

అదుగో ఆహా, అతనే అదేంటి? ఓహో.. సైకిలుషాపా.. కుర్రాళ్ళను పెట్టి పనిచేయిస్తున్నాడా?

రోడ్డు దాటాను. అతను ఒక్కడే వున్నాడు. రెండుమూడు పాత సైకిళ్ళున్నాయి. అది షాపు కాదు కానీ.. షాపులా వున్నటువంటిది. రెండు బల్లలు, కొన్ని ట్యూబులు టైర్లూ బల్లలపైన వేసే సామాన్లు. బెంచీలూ.. అతను సైకిలు పనిచేయటంలో నిమగ్నం అయి వున్నాడు. సైకిలు తిరగబెట్టబడి వుంది. సీటు ఆధారంగా నిలబడి వుంది సైకిలు. వెనుకనుండి ఎలా పిలవాలో తోచలేదు. ఇదిగో అని ఏకవచనంలోనా? ఏవండీ? అని బహువచనంలోనా అని తడబడుతూ వుంటే అతనే వెనక్కి తిరిగాడు. ''ఎవరూ?'' అంటూ.

పోల్చలేదనుకుంటా.

నా ఉపోద్ఘాతం మరీ ఎక్కువ కాకుండానే ''ఆ గుర్తొచ్చింది. అయినా ఆ మర్నాడే రమ్మంటే ఇపుడొచ్చావేంటి? నా పనిలో కొంత భాగం నీకు అప్పజెబుదామనుకున్నాను. నా ఆదాయం కొంచెం తగ్గినా నీమీద జాలిపడి...'' అతని వాక్ప్రవాహం అలా సాగిపోయేదే.

అయినా వుద్యోగం ఇచ్చేవాడికి ఆ మాత్రం 'క్లాసు' పీకే హక్కుంటుంది గదా!

''అది చెబుదామనే వచ్చాను. నాకు ఉద్యోగం వచ్చింది. ఎదురుగా వున్న ఆ పెట్రోలు బంకులోనే'' నా అతిశయాన్ని ప్రదర్శించబోతుంటే అతను ఆనందంగా ''మొత్తానికి ఏదో ఒక ఉపాధి. మనకింత అన్నం పెట్టగలిగేదీ, శక్తినివ్వగలిగేదీ, బ్రతికించగలిగేదీను. కంగ్రాట్సులేషన్స్'' అన్నాడు.

నాకు లాగి మొహం మీద గుద్దినట్టయ్యింది. అతను మాట్లాడిన ఫిలాసఫీకి కాదు, అతను చివర్లో 'కంగ్రాట్సులేట్' చేస్తున్నందుకు.

''నువ్వు... మీరు.. ఇంగ్లీషు...'' నేను తడబడుతున్నాను.

''నా కథ చెప్పి నిన్ను 'బోర్' కొట్టించలేనుగానీ.. ఆ మాత్రం ఇంగ్లీషు ముక్కలు తెల్సిన చదువే నాది. చేసే ప్రైవేటు ఉద్యోగం.. 'యాక్సిడెంట్‌లో కాళ్ళూ రెండూ పోగా' పోయింది. చిన్నతనంలో సరదాగా నేర్చుకున్న సైకిలు రిపేరు ' ఉపాధి' అయ్యింది''

అలా చెప్తూ అతను ఎదురుగా వున్న సైకిలును మామూలు స్థితికి తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నాడు. 'రెండు చేతుల్తోనూ దాన్ని పైకి లేపటం అదీ మొండి కాళ్ళ ఊతంతో' నేను గబుక్కున దగ్గరకు వెళ్ళి సాయం చెయ్యబోయాను.

''నో,నో.. వద్దు వద్దు'' అన్నాడు. అంత స్థిరంగానూ, అంత గంభీరతతోనూ అతను అలా అనగలడని నేను ఊహించలేదు.

నేను దగ్గరకు వెళ్ళలేదు. సాయం చేయలేదు. అతని పని అతనే స్వయంగా చేసుకున్నాడు.

''ఎందుకు సాయం వద్దన్నారు?'' అడిగానతన్ని క్యూరియాసిటీతో.

''ఈరోజు నువ్వు సాయం చేస్తావు. తర్వాత వేరెవరి సాయం కోసమని నేను ఎదురు చూడను. నా పని నేను చేసుకోవడమే నాకు తృప్తి'' చాలా తక్కువ మాటలు. ఎక్కువ శక్తి కలిగిన మాటలు. అర్థం చేసుకోగలిగితే నవజీవన సారం అంతా అందులోనే వుంది. అతని మాటల్లోంచి అద్భుతమైన శక్తి ఏదో నాలోకి ప్రవహించింది.

వెయ్యి 'పర్సనాలిటీ డెవలప్‌మెంట్' క్లాసులు విన్న తృప్తి కలిగింది.

నాలో వున్న అజ్ఞానమో, అహమో ఏదో మందమైన పొర చిట్లిపోయింది.

''బంకులో పని అయిన తర్వాత మీ దగ్గర సైకిలు రిపేరు పని నేర్చుకుంటాను గురూ, అభ్యంతరమేమన్నా వుందా?'' అన్నాను.

గట్టిగా నవ్వుతూ ''అలాగే, అలాగే'' అంటూ చెయ్యి చూపాడతను.

అతనికి షేక్‌హాండ్ చాలా సంతృప్తితో ఇచ్చాను.

''బంకుబాయ్'' ఉద్యోగానికి నాలోని 'బియ్యే బాబు' మరెపుడూ అహంభావం ప్రదర్శించలేదు.

గెడ్డం పెంచటం మానేసాను.

★

